కర్నూలు | నంద్యాల
వార్త
26 మే 2025 సోమవారం పేజీలు 4

## కడప మహానాడుకు భారీగా తరలిరావాలి : రాష్ట్రమంత్రి

**నంద్యాల, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి**

కడపలో నిర్వహించే మహానాడుకు నంద్యాల నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ పిలుపునిచ్చారు. నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయం రాజ్‌థియేటర్ ఆవరణంలో మంత్రి ఫరూక్ ఆదివారం కీలక భేటీ అయ్యారు. ఇందులో నంద్యాల నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతలతో ఫరూక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమానికి నంద్యాల నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు ఎంఎల్‌సి పేరా బత్తులరాజశేఖర్, నంద్యాల పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి పోతురాజురవికుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మొత్తం 42వార్డులు, నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరయ్యేలా సమన్వయ చర్యలు చేపట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. మహానాడుకు వచ్చే కార్యకర్తల రవాణా, వసతి, భద్రతపై ముందుస్తు ఏర్పాటుచేసుకోవాలని ఆదేశించారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలేకుండ సమగ్రసన్నాహకాలు చేయాలని నియోజకవర్గంలోని నాయకులకు సూచించారు. పార్టీప్రతిష్టను పెంచేందుకు ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో నిర్వహిస్తున్న మహానాడులో నంద్యాల నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్ఎండి.ఫరూక్ కోరారు.





## అక్రమ బియ్యం లారీ.. పట్టివేత

### -250 బియ్యం బ్యాగ్‌లు సీజ్

**గోనెగండ్ల, మే.25, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం తెల్లవారుజామున అక్రమ బియ్యంతో తరలిపోతున్న ఐచర్(మినీలారీ)ను గోనెగండ్ల పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు ఆదోని పట్టణంకు చెందిన రాముయాదవ్, దేవనకొండ గ్రామానికి చెందిన వీరేష్‌లు బియ్యం వ్యాపారం చేసేవారు. అయితే ఆదివారం అక్రమంగా బియ్యాంను ఐచర్ వాహనం(ఏపీ39 యూవీ 4697)లో 250 బస్తాలు (50కేజీల ప్యాకెట్) తరలిస్తున్నారు. అయితే ఈ విషయం సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ మహేష్‌కు తెలిసింది. దీంతో ఆయన విజిలెన్స్ అధికారులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న విజిలెన్స్ ఎస్ఐ నరేంద్రభూపతి ఆదోని నుంచి ఎక్కడికి బియ్యం అక్రమంగా ఎక్కడికి వెలుతున్నాయని ఆరా తీశారు. ఆదోని నుంచి కర్నూలు వైపుకు వెలుతున్నట్లు పక్క సమాచారం అందడంతో ఆదివారం తెల్లవారుజామున గోనెగండ్లలోని వైఎస్ఆర్ సర్కిల్ నందు నరేంద్రభూపతి తన సిబ్బందితో కాపు కాచాడు. అక్రమంగా బియ్యంను తరలిస్తున్న మినీ లారీ గోనెగండ్ల రాగానే అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా బియ్యం వ్యాపారం చేసే రాముయాదవ్.వీరేష్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## రైతన్నకు.. చల్లని కబురు..!

- వారం రోజుల ముందే రుతుపవనాలు..
- రోహిణీ పంటల సాగుకు సమాయత్తం..
- రైతులకు కలిసొచ్చిన అకాల వర్షాలు..మొదలైన రోహిణి కార్తె..
- ఈసారి విస్తారంగా వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ..
- వానా కాలంలో సాగు పెరిగే అవకాశం..పత్తిపైనే రైతుల ఆశలు..



**"రోహిణీ కార్తె మొదలైంది.. రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు కొడుతాయనేది నానుడి.. ఆ ఎండల్లో ఏ విత్తనం నాటినా రోగ నిరోధక శక్తి కలిగి మొలకెత్తిన తరువాత బలమైన మొక్కగా ఎదుగడానికి దోహదపడుతుందనేది రైతుల ప్రగాఢ నమ్మకం.. ఒకవైపు వరి పంట పూర్తిస్థాయిలో చేతికిరానప్పటికీ పత్తిసాగు చేసిన రైతులు ఇప్పటికే అకాల వర్షాలతో దుక్కులు దున్ని సిద్ధం పొలం సిద్ధం చేసారు..పొడి దుక్కులోనే నాటుకునేందుకు సమాయత్తమయ్యే రైతులకు అకాల వర్షాలు కలిసి వచ్చాయి..దీంతో రైతన్నకు చల్లని కబురు వచ్చినట్లయింది..వారం రోజుల ముందుగానే రుతు పవనాలురావడంతో వర్షాలు కురుస్తుండడంతో రైతుల కళ్లల్లో ఆనంద బాష్పాలు కురుస్తున్నాయి.. ఇక ఆదివారం నుండే రోహిణి కార్తె ప్రారంభం కావడంతో పత్తి రైతులు విత్తనాలు నాటేందుకు సన్నద్ధమవుతున్నారు"..**

కోసిగి, మే 25, ప్రభాతవార్త

**మిర్చిని తక్కువగా వేస్తూ పత్తి సాగును పెంచుకునేలా:**

వాణిజ్య పంటలపై ఉన్న మక్కువతో వరుసగా మూడు సంవత్సరాల నుంచి మిర్చి పంటకు సరైన ధరలు రాకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది రైతులు ఎర్రబంగారానికి ప్రత్యామ్నాయంగా తెల్లబంగారం సాగువైపు మొగ్గు చూపుతున్నారు..పత్తికి ప్రభుత్వం మద్దతు దరగా క్వింటాల్‌కు రూ.7,521లను ప్రకటించింది.. పత్తిసాగు చేసిన రైతులకు అటో ఇటోగా ప్రభుత్వం మద్దతు ధర లభిస్తున్నది.. మిర్చికన్న పత్తికి పెట్టుబడి తక్కువే.. అలాగేఆదాయం కూడా తక్కువే అయినప్పటికీ నష్టాల ఊబిలోకి నెట్టబడటం లేదు ఉమ్మడి కర్నూలు జిల్లాలో మిర్చి రైతులు పత్తి సాగు వైపు చూస్తున్నారు..ప్రతి ఏటా సుమారు ఏడున్నర లక్షల ఎకరాలకు పైగా పత్తిపంటను సాగుచేస్తునా న్నరు.. అత్యధికంగా కర్నూలు, అనంతపురం తదితర ఉమ్మడి జిల్లాల్లోసాగు చేస్తున్నారు.. అయితే మిర్చి ధరల దెబ్బకు రైతులు పత్తిసాగుకు మొగ్గు చూపడంతో ఈ సారి మరో 50వేల ఎకరాలు అదనంగా వేస్తున్నట్లు సమాచారం. మొత్తంగా ఎనిమిది లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు కానున్నట్లు తెలుస్తోంది..

**కలిసొచ్చిన అకాల వర్షాలు:**

మునుపెన్నడూ లేని విధంగా గత 15 రోజుల నుంచి అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి..ముఖ్యంగా వర్షకాలం తరహాలోనే మూడు నుండి నాలుగైదుసెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతోంది.. మొట్టదుక్కులు దున్నుకోవాడానికి అకాల వర్షాలు రైతులకు ఉపయోగకరంగా మారాయి.. వరి, మొక్కజొన్న పంటలను సాగుచేసిన రైతులకు నష్టాలు చేసినప్పటికీ.. పత్తిపంటను సాగుచేసేఇన నేలల్లో తిరిగి విత్తనాలు నాటుకునేందుకు దుక్కులు సిద్ధం చేయడానికిఅకాల వర్షాలు ఉపయోగంగా మారాయి..వాతావరణ శాఖ మరో వారం రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరిస్తుండడంతో రైతులువ్యవసాయ పనులకు సిద్ధమయ్యారు..అలాగే శనివారం నుంచి నైరుతి రుతుపవనాలు కేరళ తీరంను తాకాయని వాతావరణ శాఖ తెలిపింది... దీంతోజూన్ మొదటి వారంలో ఆంధ్రరాష్ట్రంలో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి..

**భూమిని బట్టి విత్తు:**

తొలికరి జల్లులు పడగానే విత్తనాల కోసం తాపత్రయం పడుతోన్న అన్నదాతలు వాటి నాణ్యత విషయంలో మాత్రం జాగ్రత్తలు పాటించలేక పోతున్నారన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది..ప్రభుత్వం రైతులకు సంబంధించిన విత్తనాలను సిద్ధం చేసింది.. అనేక విత్తన కంపెనీలతో ఎంఓయూల ఒప్పందలు చేసుకున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా రైతు కేంద్రాలలో...

• వివరాలు 2లో

## శ్రీమఠంలో కొనసాగిన భక్తుల రద్దీ

- కిక్కిరిసిన క్యూలైన్‌లు
- పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు
- భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి

**మంత్రాలయం, మే 25, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆదివారం ఎక్కువ సంఖ్యలో భక్తులతోకిక్కిరిసింది. శ్రీమఠం పరిసరాలు, పరిమళ ప్రసాద కౌంటర్‌లు, అన్నపూర్ణ భోజనశాల, తుంగభద్ర నదీపరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మొదటగా ఉదయం పక్కనే ప్రవహిస్తున్న తుంగభద్ర నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. సెలవురోజు కావడంతో ఏపినుండే కాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



## సహకారం (లేని) సంఘాలు..!

**- సహకార సంఘాల్లో స్తబ్దత.. - నిరాశలో కూటమి ఆశవాహులు..**




**జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు(పిఎసిఎస్) ప్రభుత్వం నుండి సహకారం అందడం లేదు..దీంతో సహకార సంఘాల్లో స్తబ్దత ఏర్పడింది.. అంతేకాక ఈ సహకార సంఘాల్లో తమకు పదవి వస్తుందని ఆశాతో ఎదురు చూస్తున్న కూటమి తమ్ముళ్లకు నిరాశే ఎదురవుతోందనితెలుస్తోంది.. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలతో పాటు వివిధ మార్కెటింగ్ సొసైటీలకు ఏడేళ్లుగా ఎన్నికలు నిర్వహించలేదు.. సహకార సంఘాల్లో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్నదీ ప్రశ్నార్థకమైంది..**

**కోసిగి, మే 25, ప్రభాతవార్త**

గత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక అధికారుల పాలన తీసుకవచ్చింది.. రెండేళ్ల తరువాత ఏకంగా సహకార సంఘాల్లో తొలిసారిగా నామినేటెడ్ పద్ధతిన పాలక మండళ్లను నియమాకం చేపట్టింది.. ఇక కూటమి ప్రభుత్వం హయాంలోనైనా ఎన్నికలు జరుగుతాయని టీడీపీ, జనసేన, బిజేపి నాయకులు ఎదురుచూసారు.. కానీ అనూహ్యంగా ఇదికూడా వైసిపి బాట లోనే అడుగులు వేయడంతో కూటమి నేతలు నిరాశకు గురయ్యారు.. దీంతో ఇప్పట్లో ఎన్నికలు జరగవన్న భావనతో గ్రామస్థాయిలో కూటమి నాయకులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలపై దృష్టి సారించారు.. ప్రాథమిక సహకార సంఘాల్లో కూడా ముగ్గురు సభ్యులతో నామినేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది.. ఇందుకు సంబందించి త్వరలో టీడీపీ అధిష్టానం నిర్ణయంతీసుకుని ఒక్కో సంఘానికి మూడు పేర్లను సూచించమని ఆయా నియోజకవర్గ స్థాయి కూటమి నేతలను కోరినట్లు తెలిసింది.. జిల్లాలోని కొన్ని సంఘాల్లో జనసేనకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.. గత ప్రభుత్వ హయాంలో సహకార సంఘాల్లో పరిపాలన అంతా అస్తవ్యస్తంగామారింది.. నామినేటెడ్ ప్రాతిపదిక పదవులు పొందిన కొంత మంది పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. డిసిసిబిద్వారా పలు సంఘాల నుంచి పెద్ద ఎత్తున అక్రమంగా రుణాలు పొందారని ఆరోపణలు వచ్చాయి.. గత ప్రభుత్వ హయాంలోనే విచారణ ప్రారంభమయింది.. నకిలీ ఆధార్ కార్డులు ఉపయోగించి రైతుల పేరున అక్రమ రుణాలు పొందారన్న ఆరోపణలపై సుమారు పలు సొసైటీలపైపోలీసు కేసులు నమోదు అయ్యాయి.. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సహకార, సంఘాల్లోని రికార్డులన్నీ కంప్యూటరీకరించాలని నిర్ణయించింది.. రుణాలు మంజూరుపై కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.. ఈ పరిస్థితుల్లో ఎన్నికలునిర్వహిస్తే బాగుంటుందని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.. అయితే ఎన్నికలు నిర్వహణ కన్నా నామినేటెడ్ పద్ధతిలోనే కమిటీలనుఎంపిక చేయాలని నిర్ణయం తీసుకోవడంతో గ్రామస్థాయిలో పదవులు ఎవరెవరికి వస్తాయన్నదీ చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు..

## పోగాకు రైతులను.. ముంచిన కంపెనీలు..!

: కరివేన గ్రామంలో 2వేల క్వింటాలు పోగాకు నిల్వ
: కొనే నాదుడే కరువైయ్యారంటున్న రైతన్నలు
: ఆ రెండు కంపెనీలపై అధిక ఒత్తిడి చేస్తే కంపెనీలో ఐడిలు తొలగిస్తాం
: పంట చేతికి వచ్చి 3నెలలు దాటిన కొనుగోలు దారులే లేరు
: వర్షాకాలంలో బుజా పట్టే పరిస్థితితో రైతన్నలో ఆందోళన
: 30మందికి పైగా రైతులు కొనుగోలు కోసం ఎదురుచూపులు





**ఆత్మకూరు, మే25, ప్రభాతవార్త:**

పోగాకు పంట సాగుచేస్తే అధిక లాబాలు వస్తాయని చెప్పిన మాటలు కేవలం మూటలుగానే మిగిలాయని చెప్పవచ్చు. ఒక వైపు రెక్కాడితే డోకాడని రైతన్న పరిస్థితి మరో వైపు రైతులను ఏ విదంగా మోసం చేయాలనదే కంపెనీల మాయమాటలు చేతికి వచ్చిన పంట కళ్ళముందరనే ఉండడంతో రైతన్నలు పోగాకు సాగు పేరుతో నట్టేట ముంచిన తీరుపై రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2వేల క్వింటాళ్ల పోగాకు పంట కొనుగోలు చేసే నాదుడే లేక ఇళ్ళలో, పంటపొలాలో మగ్గి పోతుంది. దాదాపు 30మందికి పైగా రైతులు కొనుగోలు దారుల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. నారా పోసి సమయంలో ఇంటింటికి తిరిగి మీరు పోగాకు నాటుకోండి అగ్రిమెంటు చేసుకోని ఆ రెండు కంపెనీలలో ఐడి నెంబరులు తీసుకున్న రైతన్నలు సాగు చేసిన పోగాకు పంటను ఎందుకు కొనలేదు. కారాణాలు ఏమి ఎక్కడా ఆలస్యం జరిగింది. ఈ పంట ఆ రెండు కంపెనీలు కొనుగోలు చేస్తారా లేక రైతులను ముంచుతారా అనే విషయం నేటికి ఆలస్యంగానే కొనసాగుతుంది. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామంలో దాదాపు 30మందిరైతులు పోగాకు పంటను సాగు చేశారు. ఇందులో కౌలు రైతులు ఎకరాకు దాదాపు రూ.1.20లక్షలకుపైగా ఖర్చు వచ్చింది. సొంత పొలం ఉన్న రైతుకు రూ.లక్ష ఖర్చు చేశారు. ఒకే రైతు దగ్గర దాదాపుగా 60క్వింటాళ్ల పోగాకు నిలచిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు దుక్కి దున్నె పంట చేతికి వచ్చిన తర్వాత మేము కొనుగోలు చేస్తామని చెప్పిన ఆ రెండు కంపెనీలు కనుచూపు మేర నేడు కనిపించడం లేదు. ప్రస్తుతం చుక్క బర్లి పోగాకు కరివేన గ్రామంలో దాదాపుగా 2వేల క్వింటాళ్ల నిల్వ ఉండడంతో రైతన్నలు భయందోళనకు గురవుతున్నారు. ఒక పక్క ముందస్తు వర్షాలు రావడంతో పోగాకు పంట తడిచిపోతాదేమో అనే భయందోళనకు గురవుతున్నారు. ఈ విషయం ఇది వరకే జిల్లా ఉన్నతాధికారుల, ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెల్లడం జరిగింది. కరివేన గ్రామంలో నిల్వ ఉన్న పోగాకు పంటను కొనుగోలు చేసేందుకు ఆ రెండు కంపెనీలు ముందుకు వస్తాయా లేక జిల్లా అధికారులు చొరవ తీసుకోని రైతుల దగ్గర ఉన్న పోగాకు పంటను వేరే కంపెనీలకు కొనుగోలు చేస్తారనే విషయాని వేచి చూద్దాం.

## విద్యాశాఖలో తిష్టేశాడు..ప్రైవే(రే)టు చక్రం పట్టేశాడు..!

- ఎమ్మిగనూరు మండలంలో కార్పొరేట్ విద్యను ప్రోత్సహించేలా అధికారి తీరు
- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు స్కూల్స్
- అర్హత లేని టీచర్లతో పిల్లలకు పాఠాలు
- విద్యాహక్కు చట్టం అమలేది..?
- స్థానికంగా ఉండని అధికారి..పర్యవేక్షణ లోపం
- ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య
- కన్నెత్తి చూడని జిల్లా విద్యాశాఖాధికారి




**"విద్యను వ్యాపారం చేస్తే అది నేరం అని ఇటీవల వచ్చిన 'భరత్ అనే నేను' సినిమాలో సీఎం పాత్ర పోషించిన సినీ హీరో మహేష్‌బాబు అంటాడు. అది నిజమే..కానీ ప్రస్తుతం విద్య అనేది అతి పెద్ద వ్యాపారం.విద్యా సంస్థలు వ్యాపార దుకాణాల నిలయంగా మారాయి. ప్రభుత్వం వద్ద నుంచి పాఠ్య పుస్తకాలు కేవలం వందల్లో కొనుగోలు చేసి ప్రైవేట్ పాఠశాలలో వేల రూపాయలకు విక్రయిస్తున్నారు. దీనికి స్కూళ్లు నడపడం దేనికీ..పుస్తకాల షాపులు పెట్టుకోవచ్చు కదా..? వేలల్లో ఫీజులు గుంజుతూ మరో వైపు పుస్తకాల వ్యాపారం కూడా చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నా మండల విద్యాశాఖ అధికారి మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం తీరుపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. 'ప్రైవేట్, కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకుంఅ విద్యశాఖలో తిష్ట వేసిన పర్యవేక్షక అధికారి పనీతిరు ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలలు దోపిడి చేస్తున్నా..నిబంధనలు ఉల్లంఘిస్తున్నా..అర్హత లేని టీచర్లతో పిల్లలకు పాఠాలు చెప్పిస్తూ..వేలాధి రూపాయల ఫీజులతో తల్లిదండ్రులను గుల్లచేస్తున్నా..ఆ చక్రమే పట్టుకున్న ఆ అధికారి అటువైపు కన్నెత్తి చూడరంట. ఓ ప్రభుత్వ పాఠశాలలో తక్కువ శాతం ఉత్తీర్ణత రావడం విద్యాశాఖ పనితీరుకు అద్దం పడుతోంది. విద్యా హక్కు చట్టం 2005 ద్వారా మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలు 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత సీట్లు ఇవ్వాల్సిఉన్నా అది ఎమ్మిగనూరు మండలంలో అమలు కావట్లేదు. అయినా సార్లు పట్టించుకోరు."**

• వివరాలు 2లో

## బిజెపిలోకి చేరిక..

**ఆదోని మే 25 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి అధ్యక్షతన వంద కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేర్చుకుని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ భర్త మధుసూధనశర్మ మాట్లాడుతూ అమరావతి నగర్ వార్డులో, రోడ్లు, డ్రైనేజీలు మరియు వ్యక్తిగత మరుగుదొడ్ల, సామూహిక మరుగుదొడ్ల లేక మహిళలు బహిర్భూమికి వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రేషన్ బియ్యం పంపిణీలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని, ఇంటి పట్టాలు లేని కుటుంబాలు మా వార్డులో ఎక్కువగా ఉన్నారని, ఇంకా మొదలైన సమస్యలను ఎమ్మెల్యే పార్థసారథి కి చెప్పడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఇప్పటికే అమరావతి నగర్ వార్డుకు సామూహిక మరుగుదొడ్లు అలాగే యాభై లక్షల రూపాయలతో రోడ్లు వేయడానికి కౌన్సిల్ తీర్మానం కూడా జరిగిందని రాబోయే రోజుల్లో అమరావతి నగర్ వార్డుకు కొంత ఎక్కువ నిధులు కేటాయించడానికి నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఖచ్చితంగా సమస్యల పరిష్కారానికి త్వరలోనే పరిష్కారం చూపిస్తానని కూడా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సౌత్ జోన్ బిజెపి అధ్యక్షుడు మహబూబ్ భాషా, ఉపాధ్యక్షులు పూల రఘు, బిజెపి సౌత్ జోన్ మహిళా అధ్యక్షురాలు ఉషారాణి, ముస్లిం మహిళామోర్చ అధ్యక్షురాలు నూర్జహాన్, పరుశురాం, ఈరన్న, బాలరాజు, తిక్కన్న, నాగేష్, చక్ర, సాయి, జమ్మన్న, మారి, చరణ్ తో పాటుగా పెద్దసంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు..



# విద్యాశాఖలో తిప్టేశాడు..ప్రైవే(రే)టు చక్రం పట్టేశాడు..!

ఎమ్మిగనూరు క్రైం, మే 25 ప్రభాతవార్త:

**- నిబంధనలు ఎక్కడా..?**

ఎమ్మిగనూరు మండలంలో ఎనభై శాతం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదు. కేవలం ఇరవై శాతం లోపు పాఠశాలలు మాత్రమే రూల్స్ పాటిస్తున్నాయి. ప్రధాన రహదారుల పక్కనే కొనసాగుతున్న స్కూళ్లకు, ప్రహరీ లేకుండా ఉన్న స్కూళ్లకు సైతం ట్రాఫిక్ నో అబ్జన్ సర్టిఫికేట్లు ఇస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మిగిలిన పాఠశాలల్లో ఆట స్థలం ఉండడం లేదు. ఆట స్థలం ఉన్నప్పటికీ పలు పాఠశాలల్లో పీఈటీలు ఉండడం లేదు. అనుమతుల సమయంలో బీఈడీ, పీజి, టీటీసి సర్టిఫికేట్లు ఉన్న వారిని చూపించి..అర్హత లేని వారితో పాఠాలు చెప్పిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాల వివరాలు రికగ్నైజేషన్, రెన్యూవల్ సర్టిఫికేట్లు అందచేయకపోయినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విద్యార్థుల తల్లిద ండ్రులు వాపోతున్నారు.

**- విద్యాహక్కు చట్టం అమలేది..?**

విద్యాహక్కు చట్టం 2005 సెక్షన్-6 ప్రకారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్ -11లో సూచించిన విధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసూలు చేయాలి. వసూలు చేసే ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్-12 ప్రకారం విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి 1-20కి మించరాదు. ప్రతి పాఠశాలలో 25 శాతం సీట్లను ఎసీ స,ఎస్టీ, దివా ్యంగులు, మైనార్టీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్ బుక్స్, యూనిఫాం, బ్యాగులు ఇతర స్టేషనరీ అమ్మరాదు, ఇవేవీ సక్రమంగా అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. విద్యాహక్కు చట్టం 2005 ప్రకారం ఏ పాఠశాలలో కూడా అడ్మిషన్ల కోసం టెస్టులు నిర్వహించకూడదు. ఇలా టెస్టులు నిర్వహించే విద్యా సంస్థ గుర్తింపు రద్దు చేయడంతో పాటు రూ.లక్షల్లో జరిమానా విధించే అధికారం విద్యాశాఖకు ఉంది. అయితే ఈ నిబంధనలు పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రముఖ విద్యాసంస్థల ముసుగులో చెలామణి అవుతున్న సంస్థలు ఇప్పటికే అక్రమ అడ్మిషన్లకు తెరలేపాయి.

**- కొరవడిన అధికారి పర్యవేక్షణ..!**

ఎమ్మిగనూరు మండలంలోని ప్రతి ఎంఈవో పరిధిలో పదుల సంఖ్యలో క్లస్టర్ రిసోర్సు పర్సన్లు(సీఆర్పీ)లు ఉంటారు. ప్రత్యేకించి మునిసిపల్ పరిధిలో, మండల కేంద్రాల్లో వీరు పాఠశాలల్ని పర్యవేక్షించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, ప్రైవేటు పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలు, అక్రమ అడ్మిషన్లు, గుర్తింపు లేని పాఠశాలలు గురించి పూర్తి స్థాయిలో సమాచారం ఎంఈవోకు ఇవ్వాలి. అయితే సీఆర్పీలు పైరవీలకే పరిమితం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలకు పాల్పడే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాస ంస్థల అక్రమాలు బయటకు చెప్పకుండా భారీ మొత్తంలో సీఆర్పిలు, ఎంఈవోలు కలసి దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాలు వీరికి మామూళ్లు ఇవ్వాల్సిందేననే ఆరోపణలున్నాయి. ఈనేపథ్యంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జరిగే అక్రమ అడ్మిషన్ల గురించి వీరికి తెలిసినా నోరుమెదపడం లేదనే వాదన ఉంది. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల కార్యకలాపాలపై దృష్టిసారించి, అవినీతికి పాల్పడుతున్న సిఆర్పిలు, ఎంఈఓ పై పూర్తి స్థాయిలో విచారణ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

**- ఎవరు ఫోన్ చేసినా అంతేనా..?**

ఎమ్మిగనూరు పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో అక్రమ అడ్మిన్లతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్న తీరుపై ఎమ్మిగనూరు మండల విద్యాశాఖ అధికారికి గత కొద్ది రోజులుగా ఫోన్ చేసి వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ ఎత్తడం లేదు. మండల విద్యాశాఖ అధికారి ఫోన్ ఎత్తడం లేదని జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసినా ఆయన దగ్గర నుంచి కూడా స్పందన లేదు. ముఖ్యంగా పాత్రికేయులు ఫోన్ చేస్తే ఈ అధికారులు అసలే ఫోన్ ఎత్తరు. వీరిద్దరూ ఫోన్ ఎత్తడం లేదంటే ప్రైవేటు పాఠశాలల దోపిడికి సహకరిస్తున్నారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరి జిల్లా కలెక్టర్ గారే స్పందించి ఈ ఇద్దరి అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోని ఎమ్మిగనూరు ప్రైవేటు పాఠశాలల దోపిడికి కళ్లెం వేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## రైతన్నకు.. చల్లని కబురు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విత్తనాలు ఇవ్వటానికి సిద్ధమయింది.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ పంటల సాగు 6 లక్షల నుంచి 6.50 లక్షల హెక్టార్లలలో సాగయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయని వ్యవసాయశాఖాధికారుల అంచనాలు వేస్తున్నారు.. దాని ప్రకారంగా జిల్లాలో పత్తి 3.15 హెక్టార్లలలో సాగు చేస్తున్నట్లు అంచనా వేస్తున్నారు..కాగా భూమిని బట్టి విత్తనాలను వేస్తే మంచి ఫలితాలు ఆశాజనంగా ఉంటాయని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు..

**పలు రకాల వంగడాలను సిద్దం చేసిన వ్యవసాయ పరిశోధనా కేంద్రం:** భూమిని బట్టి పరిశోధనా కేంద్రాలు సుమారు 12 వంగడాలను సిద్దం చేసినట్లు తెలుస్ోంది.. అయితే ముఖ్యంగా వరి పంట విషయాన్ని పరిశీలన చేస్తే ఐదు వంగడాలను వ్యవసాయ పరిశోధన కేంద్రం సిద్దం చేసినట్లు తెలుస్తోంది.. రాష్ట్ర వ్యాప్తంగా భూమిని పరిశీలన చేసిన ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ శ్వవిద్యాలయం పరిశోధనా కేంద్రం వంగడాలను సిద్దం చేసినట్లు సమాచారం..అన్ని ప్రాంతాలకు సంబందించిన వంగడాలను ఆయా ప్రాంతాలకు పంపించడానికి ప్రభుత్వం సిద్దమయినట్లు తెలుస్తోంది..కాగా రైతులు మాత్రం ప్రధానంగా పత్తి, వేరుసెనగా, కంది, మొక్కజొన్న, వరి, మినుమ, ఉల్లి, మిరప, కొర్ర, జీలుగ, పిల్లిపెసర, తదితర ప్రధాన పంటలను సాగు చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది..అయితే విత్తు రైతుకు జీవంగా మారిందని చెప్పవచ్చు..

## త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

వెల్దుర్తి,మే25,ప్రభాతవార్త

తమ వార్డులో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వెల్దుర్తి పట్టణంలోని 4వ వార్డు కాలనీవాసులు సంబంధిత అధికారులను కోరారు.ఆ వార్డులోని కాలనీవాసులు దాదిపోగు రాజేష్,డి.రాజు,ఎం.సునీలు,ఎరుకల రాజు,ధనరాజు తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.తమ కాలనీలో కొళాయిలకు ,ప్రక్క కాలనీలోని కొళాయిలకు వచ్చే త్రాగునీరు వదిలే విషయంలో రోజుల తేడా వస్తుందని ఆరోపించారు.ఈ విషయంపై ఉన్నతాధికారులకు,స్థానిక అధికారులకు విన్నవించుకున్నామన్నారు.తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.ఈ విషయంపై ఇంచార్జ్ కార్యదర్శి గురుస్వామిని వివరణ కోరగా ఆ కాలనీలో నెలకొన్న సమస ్యను తాను స్వయంగా పర్యవేక్షించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## జనసేన సభ్యత్వాన్ని చేయించుకోండి

**వెల్దుర్తి,మే5,ప్రభాతవార్త** జనసేన సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరు చేయించుకోవాలని ఆ పార్టీ కలుగోట్ల నాయకులు నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జనసేన సభ్యత్వ కిట్లను ఆయన జనసేన కార్యకర్తలకు పంపిణీ చేశామన్నారు.ఈ సభ ్యత్వంతో ప్రమాదభీమా రూ.5లక్షలు,గాయపడితే వైద్యసేవలకై రూ.50వేలు వస్ాయన్నారు.

## వైసిపి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా చెవిటి మౌలాలి

**మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డితో రాజకీయంగా ముందుకు**
**మండల కోఆప్షన్ సభ్యులుగా పార్టీకి సేవలు అందించాను**
**వైసిపి పార్టీలో రాజకీయంగా అన్ని సామాజిక వర్గాలకు పార్టీలో అవకాశం**
**వైసిపి పార్టీలో నా ఊపిరి ఉన ్నంత వరకు ప్రజలకు సేవలు అందిస్తా**



**ఆత్మకూరు,మే25,ప్రభాతవార్త:** వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోయో రోజులో పార్టీని గెలుపించుకునే విదంగా మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి కమిటిలో ఆత్మకూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా చెవిటి మౌలాలి ఎంపిక చేయడంపై ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా మౌలాలి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి వైసిపి పార్టీలో పనిచేసేందుకు వైసిపి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు ఒక అవకాశం కల్పించడం జరిగిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలోనే ఆత్మకూరు మండల కోఆప్షన్ సభ్యులుగా సేవలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. వడ్లరామాపురం గ్రామ నివాసి అయిన నేను వైసిపి పార్టీలో కీలకమైన రాజకీయాలు కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు. నేడు వైసిపి మండల స్థాయి కమిటిలో మైనార్టీ సెల్ అధ్యక్షులుగా అవకాశం కల్పించడం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వైసిపి పార్టీ బలోపేతం చేసేందుకు నా ఊపిరి ఉన ్నంత వరకు పార్టీ కోసం అన్ని విదాలుగా పనిచేసి ప్రజలకు సేవలు అందించడంలో రాజకీయంగా ముందుంటానని వివరించారు.

## బాలికలు అప్రమత్తంగా ఉండాలి..

**- బాలికలు చట్టాల గురించి తెలుసుకోవాలి**
**- జిల్లా కోర్టు నామినేటెడ్ మెంబర్ మమత లోకేష్‌కుమార్,**



**ఆదోనీలీగల్, మే25, ప్రభాతవార్త;** సమాజంలో బాలికలు అప్రమత్తంగా ఉండాలని, చట్టాల గురించి తెలుసుకోవాలని జిల్లా కోర్టు నామినేటెడ్ మెంబర్ మమత లోకేష్‌కుమార్, సంస్కృతి గురువు విరాజ్‌రాయల్, ఐసీడీఎస్ అధికారులు సావిత్రి, అడ్వకేట్ నాగరాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోని పట్టణంలోని చిన్మయి ఆధ్యాత్మిక కేంద్రంలో జిల్లా జడ్జి ఆదేశాల మేరకు చైల్డ్ మిస్సింగ్ మరియు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, సమాజంలో బాలికలు ఎలా బతకాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. బాలికలకు చదువుతోపాటు ఆటలు, కారటే, యోగా వాటిని నేర్చుకోవాలన్నారు. సమాజంలో ఎలాంటి సమస్యనైనా ఎదుర్కోవాలో తెలియజేస్తూ అవసరం అనిపిస్తే పెద్దవాళ్ల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికలు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, త్రీటౌన్ పోలీసులు, లోక్ అదాలత్ ఉద్యోగి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి లో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

వెల్దుర్తి,మే25,ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవర్ధనగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 నుంచి 2001వరకు చదువుకున్న పూర్వపువిద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.పూర ్వ ఉపాధ్యాయులైన అన్వర్‌బాష,ప్రభుచరణ్,శ్రీనివాస్‌కుమార్,ఎండి క్రిష్ణయ్య,పిఈటి మహబూబ్‌బాష, క్రిష్ణమూర్తిలను పూర్వపువిద్యార్థులు సాదరంగా ఆహ్వానించారు.గురువులకు శాలువ,పూలమాల, మెమొంటోలతో సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు.ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత తామంతా ఒక్కటై తమ గురువులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని పూర్వపువిద్యార్థులు తెలిపారు.అందరు కలిసి సహాంపక్తి భోజనం చేశారు.



## రెడ్డిపల్లెలో అభయాంజనేయస్వామి దేవస్థానంలో ఘనంగా 3వ వార్షికోత్సవం



రుద్రవరం, మే 25, ప్రభాతవార్త

మండలంలోని రెడ్డిపల్లె గ్రామంలో అభయాంజనేయస్వామి దేవస్థానం 3వ వార్షికోత్స వ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఏకైక దేవస్థానంగా వెలుగొందుతున్న ఈ ఆలయంలో స్వామివారికి భక్తిశ్రద్దలతో విశేషపూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకంతో ఆరాధనలు ప్రారంభించారు. అనంతరం పండితుల చేతులమీదుగా విశేష అలంకరణ, ధూప దీప నైవేద్య సేవలు జరిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు. వేడుకల సందర్భంగా మహిళల కోసం తాడులాగే పోటీలు, ముగ్గులపోటీలు, పిల్లలకోసం వివిధ ఆటలపోటీలు, చిన్నారులతో కోలాటప్రదర్శనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు. ఒకే ఆలయం కావడంతో గ్రామమంతా పండుగవాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కలుషితమైన వాతావరణ మానవ మనుగడకు ప్రమాదకరం

**- ఆర్‌పీఎఫ్ ఎస్ఐ మల్లేశ్వరయ్య**




**ఆదోనీలీగల్, మే25, ప్రభాతవార్త;** కలుషితమైన వాతావరణం మానవ మనుగడకు ప్రమాదకరమని ఆర్‌పీఎఫ్ ఎస్ఐ బి.మల్లేశ్వరయ్య అన్నారు. పర్యావరణ వారోత్స వాల్లో భాగంగా ఆదివారం రైలే ్వస్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మనం నివసించే ప్రాంతంలోనూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మనుషులకు హానీ కలిగించేటువంటి ప్లాస్టిక్ వస్తువులు వంటివి వాడకూడదన్నారు. ప్రతి ఇంటి ముందు ఒక మొక్కను నాటడం వల్ల భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని కలిగి భవిష్యత్ తరాలకు మంచి కల్పించిన వారమవుతామన్నారు. మొక్కలను నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి అందడంతోపాటు వాయు కాలుష్యం కూడా తగ్గుతుందన్నారు. మనం ప్రయాణం చేసే ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయడం, చెత్తను రోడ్లపై పారవేయడం మంచి పద్ధతి కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, జీఆర్‌పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 20 సంవత ్సరాల తరువాత విద్యార్థిదశ మదుర స్మృతులను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థుల**



**బనగానపల్లె, మే 25, ప్రభాతవార్త॥**

బనగానపల్లె మండలంలోని నందివర్గం హైస్కూల్ నందు 2004-2005 పదవతరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. దాదాపు 20 సంవత ్సరాల తరువాత మిత్రలంతా ఒకచోట చేరి పూర్వ జ్ఞాపకాలు పంచుకున్నారు. ఈకార్యక్రమానికి పూర్వ ప్రధానోపాధ్యాయులు పక్కీర్‌రెడ్డి, కుమార్‌బాబు, సావిత్రమ్మ, సుబ్బారెడ్డి, సింగోటం కృష్ణమూర్తి, సుబ్బయ్య, రేణుకాదేవి, మొత ్తం 10 మంది పూర్వ ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థుల విజయగాధలను ప్రశంసించడమే కాకుండా తమ మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఈ సమ్మేళనానికి హాజరయిన 105 పూర్వ విద్యార్థుల్లో పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్‌లు కొత్తురు నరేంద్రయాదవ్, భూపనపాడు నరేంద్ర, ఆశోక్‌రెడ్డి, దినేష్‌కుమార్, మాధవ, సంపంగి లక్ష్మీ, శైలజా, జయభారతి, శ్రీనివాసరెడ్డి, శివరాముడు, కరీం ఫరూక్ వంటి వారున్నారు. వారంతా తమ అనుభవాలను పంచుకుంటూ ఈ సమ్మేళనాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. తమకు విద్యారు ్థులు బుద్దులను నేర్పించిన గురువులకు సన్మానం చేసి పాదాభివందనం చేసి కృతజ్ఞతలు తెలిపారు. తరగతి గదిలో చేసిన అల్లర్లును గుర్తుచేసుకొని ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. ఈసందర్బంగా పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చారు. పాఠశాల కోసం లక్ష యాభైవేల రూపాయల ఖర్చుతో బస్‌షెల్టర్‌ను నిర్మించడానికి హామి ఇచ్చారు. భవిష్యత్తులో కూడ తమవంతు సహకారం అందిస్తామని నిర్ణయించుకున్నారు. మిత్రుల బృందం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం అందరికి ఆకట్టుకుంది. ఈసమ్మేళనం పూర్వ విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోయే మధురజ్ఞాపకంగా నిలిచిపోతుందని అందరు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆర్‌ఎంపీ వైద్యుడు చెన్నయ్యకు పరామర్శ

**- చెన్నయ్యను పరామర్శించిన మండల ఆర్‌ఎంపీ వైద్యులు**



**గడివేముల, మే25, ప్రభాతవార్త;** మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో గత 30 సంవత్సరాలుగా ప్రజలకు ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్న ప్రాథమిక వైద్యుడు చెన్నయ్య గతంలో ఆర్‌ఎంపీడబ్ల్యూఏ సభ్యులుగా ఉంటూ రెడ్‌క్రాస్ నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. ప్రస్తుతం గడివేముల మండల ఆర్‌ఎంపీడబ్ల్యూఏ యూనియన్ ట్రెజరర్‌గా పనిచేస్తున్న చెన్నయ్య గత మూడు నెలల నుంచి హార్ట్ స్ట్రోక్‌కు గురై రెండు స్టంట్‌లు వేయించుకుని మంచానికే పరిమితమయ్యారు. బీపీ, షుగర్ లెవెల్స్ పెరిగి కంటి చూపు దెబ్బతినడంతో మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న గడివేముల మండల ఆర్‌ఎంపీడబ్ల్యూ యూనియన్ అధ్యక్షులు వి.వి.కృష్ణయ్య, సెక్రటరీ వెంకటేశ్వర్లు, ప్రథమ చికిత్స వైద్యులు సుబ్బరాయుడు, అనంతకుమార్, గౌరవాధ్యక్షులు ఇందిరా వరదాచార్యులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌బాబు, కళా మెడికల్ షాపు రాజేష్‌లు ఆదివారం చెన్నయ్య ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

## రీ వెరిఫికేషన్‌లో పెరిగిన మార్కులు

**- హర్షం వ్యక్తం చేసిన విద్యార్థిని బి.శ్రీభారతి**



**గడివేముల, మే25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బి.శ్రీభారతి శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో 2024-25వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకుంది. శ్రీభారతి పదో తరగతిలో ఉత్తీర్ణత అయ్యి 577 మార్కులు సాధించి మండల సెకండ్ టాపర్‌గా నిలిచింది. శ్రీభారతికి సైన్స్ సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చాయి. సైన్స్ సబ్జెక్టులో తక్కువ మార్కులు రావడంతో రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రీ వెరిఫికేషన్‌లో శ్రీ భారతికి సైన్స్ సబ్జెక్టులో 10 మార్కులు అధికంగా వచ్చాయి. శ్రీ భారతికి సైన్స్ సబ్జెక్టులో 10 మార్కులు పెరగడంతో మొత్తం సైన్స్ సబ్జెక్టులో 10 మార్కులు పెరగడంతో మొత్తం సైన్స్‌లో 98 మార్కులు వచ్చాయని పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు తెలిపారు. మండలంలో రెండవ టాపర్‌గా ఉన్న శ్రీ భారతి 587 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరం తెలిపారు. శ్రీభారతిని పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, ఏఓ రాఘవేంద్ర, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## జనసేన పార్టీ సభ్యత్వాలతో కార్యకర్తలకు భరోసా..

**- గడివేముల మండల నాయకులు ధరణి చంద్రమోహన్, మహమ్మద్‌రఫీ**
**- జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ**




గడివేముల, మే25, ప్రభాతవార్త;

ఏ పార్టీకిలేని సభ్యత్వ భరోసా జనసేన పార్టీ కార్యకర్తలక ఉందని జనసేన మండల నాయకుడు ధరణికేంద్రం మోహన్ అన్నారు. మండలకేంద్రమైన గడివేములలోని సా ్థనిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారంనాడు జనసేన పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతా సురేష్‌బాబు ఆదేశానుసారం జనసేన పార్టీ మండల నాయకులు ధరణి చంద్రమోహన్, ఎస్.మహమ్మద్‌రఫీల ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వ కిట్లను పంపిణీ చేశరు. ఈ సందర్భంగా జనసేన మండల నాయకుడు ధరణి చంద్రమోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింతగా ప్రజలకు చేరవేసేవిధంగా కార్యకర్తలు తోడ్పాటు అందించాలన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యకర్తలను అన్నివిధాలుగా ఆదుకోవాలనే ఆలోచనతో జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ బీమా ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యకర్తలు ప్రమాదాలకు గురైనా, మరణించినా బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలకు పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి చింత సురేష్‌బాబు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. జనసేన పార్టీలో కార్యకర్తలు మూల స్తంభాలని, కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసే పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పుల్లారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సురేష్‌బాబు, రవికుమార్, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, ఫరూక్ తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు వైసిపి పట్టణ మహిళ అధ్యక్షురాలుగా దర్గమ్మ

**: పూలమాల, దుశ్శాలువతో మాజీ ఎంఎల్ఏకు ప్రత్యేక అభినందనలు**
**: నాపై నమ్మకం ఉంచిన మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి కృతజ్ఞతలు**



**ఆత్మకూరు,మే25,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నియోజకవర్గ స్థాయిలో మహిళలకు, యువకులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వివిద విభాగాలలో పార్టీ పదవులను నియామకం చేపట్టారు. ఇందులో భాగంగా ఆత్మకూరు వైసిపి పట్టణ మహిళ అధ్యక్షురాలుగా దరగమ్మను నియమించడంతో ఆదివారం పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా మహిళ అధ్యక్షురాలు దర్గమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వైసిపి మహిళా విభాగానికి అధ్యక్షురాలుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసి మహిళలో చైతన్యం చేసే విదంగా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను నాయకులను, మహిళలను గుర్తించుకోని వైసిపి పార్టీలో రాజకీయంగా అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం చేస్తూ వైసిపి పార్టీలో జోష్ నింపారని వివరించారు. నాకు పదవులు ముఖ్యం కాదు పార్టీ క్యాడర్ కాపాడుకునే విదంగా వైసిపి పార్టీ కోసం అన్ని విదాలుగా కృషి చేసే విదంగా మహిళలతో కలసి మహిళ సమస్యలను పరిష్కరించే విదంగా ముందుంటామని వివరించారు. నాకు రాజకీయంగా ఇంత అవకాశం కల్పించిన మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, యువ నాయకులు శిల్పా కార్ ్తీక్‌రెడ్డిలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వీరి వెంటా మహిళలు షఫివూన్, పాణ్యం పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## అవుకు వైఎస్సార్‌సీపీ నాయకునికి రాష్ట్ర అనుబంధ కమిటీల్లో స్థానం

**అవుకు, మే 25, ప్రభాతవార్త॥** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అనుబంధ కమిటీల్లో నంద్యాల జిల్లాకు చెందిన పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరుగురికి స్థానం కలి ్పించారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం వైఎస్సార్ సీపీ నాయకునికి స్టేట్ పబ్లిసిటి వింగ్ సెక్రెటరీగా అవుకు బలిజ సంఘం అధ్యక్షులు కునుకుట్ల రామన్నను నియమించారు. ఈ అవకాశాన్ని కల్పించిన వైసీసీ పార్టీ అధినేత వైయస్‌జగన్ మోహన్‌రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి రుణపడి ఉంటానని తెలిపారు.



# నేషనల్ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో కార్యక్రమం




**కర్నూలు, మే 25, ప్రభాతవార్త :** డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక నైస్ కంప్యూటర్ సెంటర్ నందు నేషనల్ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి నిర్మల గారు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా పిడి గారు మాట్లాడుతూ ఇప్పటికి కూడా ఆడపిల్లలు గాని మగ పిల్లలు తమ తల్లిదండ్రులు తిట్టారని కొట్టారని మొదలైన కారణాలతో పారిపోవడం కొన్ని సందర్భాల్లో తప్పిపోవడం కూడా జరుగుతుంది ఈ క్రమంలో వారు ఒక ప్రదేశం నుంచి ఇంకొక ప్రదేశానికి బస్సుల్లో గాని ట్రైన్ లో గాని ప్రయాణం చేసే క్రమంలో పొరపాటున సంఘవిద్రోహశక్తులకు దొరికితే ఈ పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు అనేది నాశనం అవుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ముఖ్యంగా ఇట్లా తప్పిపోయిన పిల్లల్ని ఐడెంటిఫై చేసి వాళ్ళని 24 గంటల్లోపు జిల్లా బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారి ఆదేశాల మేరకు తాత్కాలికమైన షెల్టర్ నందు ఉంచడం జరుగుతుంది. అనంతరము ఈ పిల్లలు చెప్పే వివరాలను నమోదు చేసుకొని ఈ వివరాలన్నిటిని ట్రాకింగ్ మిస్సింగ్ చైల్డ్ అనే పోర్టల్ నందు నమోదు చేయడం జరుగుతుంది ఈ విధంగా నమోదు చేయడం వల్ల తప్పిపోయిన పిల్లల్ని త్వరగా ట్రేస్ అవుట్ చేయడానికి వీలవుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది మరియు జిల్లా బాలల పరిరక్షణ అధికారి టి శారద గారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్ గాని ఆన్లైన్ మోసాలు గాని ఎక్కువ జరుగుతున్నాయి కాబట్టి బాలలు ప్రమాదం ఎదురయ్యే సందర్భంలో వాళ్ళ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారం తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ చైల్డ్ లీగల్ రైట్ కమిటీ మెంబర్ అయినా రాయపాటి శ్రీనివాసులు మరియు డీసీపీ యు సిబ్బంది శ్రీలక్ష్మి, పద్మ నరసింహులు, నాగేశ్వరావు, శ్వేత కీర్తి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పకృతి వ్యవసాయంతో ద్వారా పంటలు పండించాలి

**: వ్యవసాయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**: మిట్టపల్లె, కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి**



**బనగానపల్లె రూరల్ (మే 25) ప్రభాతవార్త:** రైతులు పకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించాలని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ విజయ భాస్కర్, యూనిట్ ఇంచార్జ్ లక్ష్మీ చరిత పేర్కొన్నారు. ఈ మేరకు మిట్టపల్లె గ్రామంలోని సర్పంచ్ కార్యాలయం నందు మిట్టపల్లె, కాపులపల్లె సర్పంచ్ యడమకంటి తులసి రెడ్డి , పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి, ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం 9 సూత్రాలు గురించి వివరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ యడమకంటి తులసి రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చె నాయుడు వ్యవసాయం అభివృద్ధికి, నియోజవర్గ అభివృద్ధికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ ఆదినారాయణ, డిజిటల్ లక్ష్మి , ఐ సి ఆర్ పి రమేష్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ హైమావతి, రామసుబ్బారెడ్డి, యన్నం వెంకటసుబ్బారెడ్డి, హరికృష్ణ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, పుల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కడప గడప మహానాడును చారిత్రత్మకంగా జరుపుకుందాం

**- పాలకవీటి విజయ్‌కుమార్**



**కర్నూలు హాస్పిటల్, మే 25, ప్రభాతవార్తః** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచుస్తున్న మహానాడు తెలుగుదేశం పార్టీ అవిరా ్భవం తరువాత కడప గడపలో ఈనెల 27, 28, 29 తేదిల్లో మహానాడు గతంలో ఎన్నడు జరగని విధంగా కనీవీని ఎరగని రీతిలో నిర్వహించబడుతుందని 27న పార్టీ ప్రతినిధుల సభ పార్టీ విధి విధానాలు, సిద్దాంతాల కార్యచరణపై క్యాడర్‌కు దిశానిరే ్ధశ్యం చేయనున్నారని 28న ప్రతినిధుతల సభతో పాటు కూటమి నేతలు ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన మూసాయిదా తీర్మాణంపై చర్చించనున్నారు. 29న 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈమహానాడు కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా నుండి ప్రతి నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు, కార్యకర్ ్తలు అభిమానులు అదేవిధంగా మన నాయిబ్రహ్మణ సోదరులు, సోదరి మణులు హాజరయి కడప మహానాడును చారిత్ర్మకంగా జరుపుకుందామని విజ్ఞప్తిచేస్తున్నామన్నారు.

# గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే

**- త్రైత సిద్ధాంత భగవద్గీతయే శ్రీకృష్ణుని నిజబోధ**

**కర్నూలు విద్య, మే 25, ప్రభాతవార్తః** ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర ్భంగా త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కర్నూలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు పట్టణంలోని ఐటిసి ఏరియా రాఘవేంద్ర ప్రాంతాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం జరిగింది. ఆషాడమాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వల్ల గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడుని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయ్యాలి అని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కల్లూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పురుషోత్తం, నాగయ్య, సుధాకర్, శివ, ఓబులేసు, శేషు, భరత్, గిరి, ప్రియాంక, సునీత లక్ష్మీదేవి ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

# వేసవి పునశ్చరణ కార్యక్రమాన్ని సద్వినియోం చేసుకోవాలి

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే 25, ప్రభాతవార్త :** వేసవి పునశ్చరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ రోజు విద్యార్థులు కథలు చదువుకోవడం కలర్స్ పేపర్స్‌తో డిజైన్ తయారు చేయడం, క్యారమ్స్, చెస్ క్రికెట్ మొదలైన ఆటలతో విద్యార్థులు వేసవి కాలాన్ని పుస్లక పఠన కోసం ఉపయోగించు కుంటున్నారన్నారు. విద్యార్థులు " తెనాలి రామకృష్ణ " కథలతో " పాలుతాగని పిల్లి " అనే కథను విద్యార్థుల చేత చదివించి దాని భావమును గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులకు బిస్కెట్లు చాక్‌లెట్లు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు బిల్లును వ్యతిరేకిస్తు చేపట్టిన మానవ గొలుసు విజయవంతం

**- వేలాదిగా తరలివచ్చిన ముస్లీంలు**

**- మండలంలో అన్నిగ్రామాల్లో నిరసన తెలిపిన ముస్లీంలు**



**వెలుగోడు, మే 25, ప్రభాతవార్తః** అల్ ఇండియా ముస్లీం బోర్డు అదేశాల మేరకు వక్ఫ్‌సవరణ చట్టంకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన మానవ గొలుసులో భాగంగా వెలుగోడు పట్టణ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన మానవ గొలుసు విజయవంతం అయింది. మండలం లోని వెలుగోడు, వెల్పనూరు, రేగడగూడూరుల్లో ముస్లీం సోదరులు, సోదరిమణులు వేలాదిగా మానవ గొలుసు కార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ఈర్యాలీ పొట్టి శ్రీరాములుసెంటర్ నుండి ఆత్మకూరు రోడ్డుపెట్రోల్ బంక్ వరకు నంద్యాల రోడ్డు వైపు బస్టాండ్ వరకు పాతబస్టీ మెయిన్‌రోడ్డుకు డాక్టర్ శివరామిరెడ్డి వైద్యశాల వరకు రోడ్డుకు ఒకవైపు మహిళలు, మరో వైపు పరుషులు, యువకులు జాతీయ జెండాను నల్ల జెండాలను ప్రదర్శిస్తు నిరసన తెలిపారు. ఈసందర ్భంగా మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎం అబ్దుల్ షబ్బీర్ మహాబూబ్ రెహిమాన్, ముల్లా అబ్దుల్ కలాం, ఖాదర్ వలి, షఫి, సయ్యద్ బాషా, అహమ్మద్ ఖాన్, ఇదాయత్ అలీఖాన్, డాక్టర్ జాకీర్ ఉశేన్, మోమిన్ అబ్దుల్, రసూల్, ఆరీఫ్ ఉశేన్, సాబీర్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు ఉన్న వక్ ్ఫబోర్డు చట్టాన్ని కేంద్రప్రభుత్వం ముస్లీం సమాజానికి హానితలపెట్టే ్టవిధంగా సవరణ చేయడం అనా ్యయం అన్నారు. వక్ఫ్‌బోర్డు స్వయం ప్రతిపత్తిని కాలరాసేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ చట్టాలను తక్షణమే వెనక్కుతీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసవరణ చట్టం వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణను పెంచేవిధంగా ఇది ముస్లీం హక్కులకు భంగం కల్పించేవిధంగా ఉందన్నారు. సవరణ చట్టాన్ని కేంద్రం వెనక్కుతీసుకోకపోతే తమపోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈనిరసన కార్య క్రమంలో వేలాదిగా ముస్లీం మహిళలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన



**ఆళ్లగడ్డ, మే 25, ప్రభాతవార్తః** వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణకు వ్యతిరేకంగా ఆళ్లగడ్డలో ముస్లీం సోదరులు నిరసన తెలిపారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి పాతబస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి నుండి ఆర్టీసి బస్టాండ్ వైపుకు రోడ్లకిరువైపుల స్త్రీలు, పురుషులు కుటుంబ సభ్యులు ఇమాములు, మసీదుకమిటీ సభ్యులు, ముస్లీం యువత, ప్రజలందరు ప్లేకార్డులు చేతపట్టి వక్ ్ఫసవరణ బిల్లును వ్యతిరేకిస్తు నల్లజెండాలతో, జాతీయ జెండాలతో దేశభక్తి స్పూర్తితో మౌనంగా నిరసన తెలిపారు. ఈనిరసన కార్యక్రమానికి ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ, నూర్ బాషా సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఇంచార్జీ బరుగొడ్ల ఉశేన్ బాషా, పలు ప్రజా సంఘాల నాయకులు తమ మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు.

# ్రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు కనీసభద్రత కరువు

**- వైకాపా నాయకులు భూమాకిషోర్‌రెడ్డి**



**చాగలమర్రి,మే 25, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు, చిన్నారులకు భద్రత కరువైందని ఆళ్లగడ్డ నియోజకవర్గ వైకాపా నాయకులు భూమాకిషోర్‌రెడ్డి విమర్శించారు. ఈనెల 23న జమ్మలమడుగు నియోజకవర్గంలో అత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబీకులను వారి స్వగ్రామమైన చాగలమర్రి మండలం తోడేండ్లపల్లె గ్రామంలో ఆదివారం ఆయన పరామరి ్శంచారు. ఈ సందర్భంగా భూమాకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ అభంశుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై అఘాయిత్యం చేయడం దారుణమన్నారు. ఈ సంఘటనకు పాల ్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. కడపజిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఇంత దారుణమైన సంఘటన చోటుచే సుకున్నా జిల్లా కేంద్రమైన కడపలో మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న రాష్ట్రమంత్రులు పరామ ర్శించడానికి అదేజిల్లాలోని జమ్మలమడుగుకు రాకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా దొరుకుతుండటంతో మద్యానికి బానిసలై సైకోలుగా మారి ఇలాంటి దారుణాలకు పాల్పడు తున్నారన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భూమాకిషోర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అంబటిమహేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# జూన్ I నుంచి చౌక దుకాణాల్లోనే రేషన్ పంపిణీ

**- తహసీల్దార్ ప్రసాద్‌రాజ్**



**దేవనకొండ, మే25, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని చౌక దుకాణాల్లో జూన్ నెల 1వ తేదీ నుంచి ప్రజలకు రేషన్ పంపిణీ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తహసీల్దార్ ప్రసాద్‌రాజ్ తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయా గ్రామాల చౌకదుకాణాల డీలర్లతో సమావేశమై మాట్లాడారు. రేషన్ లబ్ధిదారులకు జూన్ నెల 1వ తేదీ నుంచి చౌక దుకాణాల్లో బియ్యం, చక్కెర, కందిపప్పు సక్రమంగా అందించాలని ఆదేశించారు. వికలాంగులు, అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి వద్దకే నిత్యావసర సరుకులను అందించాలని డీలర్లను ఆదేశించారు. సక్రమంగా రేషన్ పంపిణీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం దేవనకొండలోని చౌక దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్ఐ విజయ్‌భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఉషూ పోటీలకు కర్నూలు విద్యార్థులు



**కర్నూలు హాస్పిటల్, మే 25, ప్రభాతవార్తః**

ఈనెల 26 నుండి 31వ తేది వరకు తమిళనాడు రాష్ట్రంలో ఈరోడ్డులో జరిగే 25వ జాతీయస్థాయి సబ్ జూనియర్ ఉషూ పోటీలకు కర్నూలు నుండి 8 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ఈసందర ్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులు టి సాయి దామిని, ఎంవిఎస్ సాయి, తన్మై, షేక్ సాజిదా, ఎం యశితరెడ్డి, ఓ ఉదయ శ్రీఎం రిషి మహేందర్, ఎస్ఎం సాధిక్, టి సాయి ఆరవింద్ పాల్గొంటున్నారని కోచ్ చిరంజీవిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వాహనాలు వేలం..

**- వేలంలో పాల్గొనే వారు ముందస్తు 10శాతం నగదు డిపాజిట్ చేయాలి..**

**- ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి వెల్లడి..**

**కోసిగి, మే 25, ప్రభాతవార్త**



కోసిగి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యం రవాణలో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి ఆదివారం వెల్లడించారు..స్థానికి ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈ నెల 28వ తేది ఉదయం 10:30 గంటలకుకర్నూలు ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు.. ఈ వేలం పాటలో పాల్గొనే వారు అదే రోజు ఉదయంపది గంటలకు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు జిరాజ్ కాపీలతో కోసిగి ఎక్సైజ్ స్టేషన్ వద్ద హాజరు కావాల్సిందిగా కోరారు.. ముఖ్యంగా ఈ వేలంలో పాల్గొనేవారు వాహనంకు సంబందించిన మొత్తం విలువలో 10 శాతం నగదును స్టేషన్‌లో ధరావత్తు చేయాలని దీనికి జీఎస్‌టితో పాటు పాడిన మొత ంనుచెల్లించి ప్రభుత్వ చలానాను తీసుకుని పాడిన వాహనాన్ని పొందవచ్చాన్నారు..కావున ఆసక్తి కలిగిన పాటాదారులు ఈ నెల 28 బుధవారం కోసిగిలోనిఎక్సైజ్ స్టేషన్ దగ్గరకు రావాల్సిందిగా కోరారు..

# ఆల్‌ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత వడుగుల కార్యక్రమం

**నంద్యాల, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి**



ఆల్ ఇండియా మల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వచ్చేనెల 1వతేదీ ఉచితవడుగుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు జిఎం.గౌస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండు వద్ద గల దిక్యాంపస్ స్కూల్ నందు వచ్చేనెల1న ఉదయం8గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసా ్మన్‌బాష మాట్లాడుతూ ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులు, చిన్నపిల్లలు ఇంటివద్దనే ఉండే అవకాశాలు అధికంగా ఉన్నందున వారికోసం ఉచితవడుగుల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎంతమంది వచ్చినా వారికి ఉచితంగా వడుగులు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీ ప్రజలు ముఖ్యంగా పేద మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యను అందిస్తామన్నారు. బెంగళూరుకు చెందిన ఫాల్కన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో ప్రవేశపరీక్ష రాసి అందులోమంచి మార్కులు సాధించిన వారికి ఉచితంగా విద్యను అందిస్తామన్నారు.హాస్టల్ ఫీజులు నామమాత్రంగా ఉంటాయన్నారు. ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డుతో కలిసి వక్ఫ్‌బోర్డు నిర్వహించే కార్యక్రమాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివరాలకు గౌస్ 94401750044, ఫయాజ్ 9848981891, ఉస్మాన్‌బాష 9032205502 సెల్‌నెంబర్లకు సంప్రదించాలని వారు సూచించారు.

# సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులనే ప్రధానోపాధ్యాయులుగా నియమించాలి



**ఆదోని మే 25 ప్రభాతవార్త :** ఆదర్శ ప్రాథమిక పాఠశా లప్రధానోపాధ్యాయులుగా సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులనే నియమించాలని ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు, ఎస్టీయూరాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రమైన ఆదోని ఎస్టీయూ భవన్ లో పట్టణ అధ్యక్షుడు కె. రవి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమావేశంలో ఉద్దేశించి ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు, ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో హేతు బద్ధీకరణలో మిగిలిపోతున్న స్కూల్ అసిస్టెంట్లను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించే ప్రక్రియ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీని వలన సీనియర్ ఎస్ జి టి ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకే పరిమితం చేయాలని తిరిగి ప్రాథమిక విద్య వ్యవస్థలోకి తీసుకురావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలజిక్ ఎస్ జి టి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సీనియర్ ఎస్జీటీలకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు, ఎస్టీయూ నాయకులు జంబులయ్య, రాజా సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# జూన్ Iవ తేదీ నుండి ఎఫ్.పి (ఫేర్ ప్రైస్) షాప్ లోనే రేషన్ సరుకులు పంపిణీ.

**: 65 సంవత్సరాలు పైబడిన వారికి మరియు విభిన్న ప్రతిభావంతులకు హోమ్ డెలివరీ.**

**ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్**

**ఆదోని మే 25 ప్రభాతవార్త :** జూన్ ఒకటో తేదీ నుండి ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు చౌక ధర దుకాణాలలోనే పంపిణీ చేయడం జరుగుతుందని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.65 సంవత్సరాలు పైబడిన వారికి మరియు విభిన్న ప్రతిభావంతులకు రేషన్ సరుకులు హోమ్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే రేషన్ షాపులు ఉదయం 8:00 గంటల నుండి 12:00 గంటల వరకు, సాయంత్రం 4:00 నుండి రాత్రి 8:00 సమయం వరకు చౌక దుకాణాలు ఉంటాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పదవి ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి



**హోళగుంద మే 25 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పదవి ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి ముస్లిం మైనార్టీలు కోరారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ దాదాపు జనాభా పరంగా వాల్మీకిల తర్వాత ముస్లిం మైనారిటీలు ఎక్కువ ఉన్నారనీ కాబట్టి గత సంవత్సరాల కాలం నుంచి వాల్మీకి బోయ కులస్తులు కన్వీనర్ పదవిని అంటి పెట్టుకున్నారు ఇప్పుడు అధిష్టానం ఆదేశాలను ముస్లిం మైనార్టీలకు ఇవ్వాలని పైనుంచి ఆదేశాలు వచ్చినట్టు మాకు సమాచారం తో ముస్లిం మైనారిటీ మీద కూడా మీరు తెలుగుదేశం పార్టీ న్యాయం చేస్తుందని ఆశిస్తున్నా ము ముఖ్యంగా ఆలూరు తాలూకాలోని ఎక్కువ మైనారిటీలు ఉన్న హోళగుంద మండలం లో మైనార్టీలకు ఇప్పటివరకు తెలుగుదేశం తరఫునుంచి ప్రాధాన్యత లేదు అందుకు తగ్గట్టు మనం ముస్లిం మైనారిటీలు వేరే పార్టీలు అంటే కాంగ్రెస్ వైయస్సార్ కాంగ్రెస్ తరఫున ముగ్గు చూపడం జరిగిందన్నారు ఇప్పుడు పార్టీ పుట్టినప్పటినుంచి హోళగుందలో ఆకుల సలాం సాబ్ మరియు అతని కుమారులు ఒకరిద్దరు తప్ప మొత్తం కుటుంబం తెలుగుదేశం పార్టీ కోసం బలోపేతం కోసం అహర్నిశలు పనిచేయడం జరిగింది కే మహమ్మద్ ఆదమ్ గత 15 సంవత్సరాల నుంచి పార్టీ కోసం వ్యాపారం మరియు ఆరోగ్యం అని చూడకుండా కుటుంబం అని చూడకుండా అహర్నిశలు పార్టీ కోసం కష్టపడ్డాను అందుకే ఇప్పుడు వచ్చిన హాలగుంద మండల కన్వీనర్ పదవిని ఆశిస్తున్నాను ఇంతకుముందు అంటే రెండు సంవత్సరాల ముందర ఒకసారి అవకాశం వచ్చింది త్రుటిలో చేజారింది చాలా బాధపడ్డాడు అయినా నాకు తెలుగుదేశం పార్టీ మీద అపారమైన నమ్మకం ఉన్న వాడిని కనుక ఇప్పుడు ఒకవేళ ముస్లిం మైనారిటీలకు ఇస్తే మీరు తప్పకుండా నా పేరును పరిశీలిస్తారని ఇన్చార్జ్ మరియు అధిష్టానం మీద అపారమైన విశ్వాసం ఉంది ఇది అందరి ముస్లిం మైనార్టీల అభిప్రాయం కూడా ఈసారి ముస్లిం మైనారిటీలకు కన్వీనర్ పదవి ఒక నాయకుడిని ఎన్నుకుంటే మనం ముస్లిం కమ్యూనిటీ తెలుగుదేశం పార్టీ వెన్నంటే ఉంటారని ప్రగాఢంగా అందరూ నమ్ముతున్నారు కావున పార్టీ అధిష్టానం గుర్తించి ముస్లిం మైనార్టీలకు ఈసారి తప్పకుండా న్యాయం చేస్తుందని మైనార్టీ లు నమ్ముతున్నారన్నారు

# యోగా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షఇండోర్ స్టేడియంలో 256 మంది హాజరు

**కర్నూలు, మే 25, ప్రభాతవార్త :** మాస్టర్ ట్రైనర్స్ కి రెండు రోజులు శిక్షణ లో భాగంగా రెండవ రోజు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి, సెట్కూరు సీఈఓ తెలిపారు. ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర 2025, యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ కు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యా శాఖ అధికారి, సెట్కూరు సీఈఓ మాట్లాడుతూ మండల స్థాయి లోని ట్రైనర్స్ కు ట్రైనింగ్ ఇచ్చేందుకు గాను ఇండోర్ స్టేడియం, అవుట్ డోర్ స్టేడియం నందు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఆదివారం ఉదయం మురాజి దేశాయ్ నేషనల్ యూనిస్టిట్యూట్ ఆఫ్ యోగ వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణను ఇచ్చారన్నారు.. నగరంలోని అవుట్ డోర్ స్టేడియం లో మాస్టర్ ట్రైనర్స్ కు ఇండోర్ స్టేడియం లో మహిళా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల్లో పూర్తిగా యోగా నేర్చుకుని మండల స్థాయిలో గుర్తింపు పొందిన ట్రైనర్స్ కు ఈనెల 27వ తారీకు నుండి 31 వ తారీకు వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ అందరూ యోగాలోని ప్రాణాయణము, యోగా ఆసనాలు చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, ఏ ఆసనం వేస్తే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి, అనే విషయాలన్నింటి ని అవగాహన చేసుకుని యోగ నేర్చుకోవాలన్నారు... యోగ క్యాంపెయిన్ ముందుకు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత మాస్టర్ ట్రైనర్స్ పై ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్, సె ట్కూర్ సీఈవో వేణుగోపాల్, డి ఎస్ డి ఓ భూపతి రావు, ఆయుష్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, మెడికల్ ఆఫీసర్స్ ప్రసాద్, యోగాచార్యులు విజయ్ కుమార్, ముని స్వామి, తదితరులు పాల్గొన్నారు..



# సీమపై మహానాడులో గళం విప్పండి




**నంద్యాల, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి**
రాయలసీమ ప్రజాప్రతినిధులు భజన కార్యక్రమాలు తగ్గించుకుని కడపలో నిర్వహించే మహానాడులో రాయలసీమ భవిష్యత్తు అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి సూచించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజాశంకుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 31న సంగమేశ్వరం వద్ద నిర్వహిస్తున్న ప్రజాబహిరంగ సభకు మద్దతుగా నంద్యాల రైతుసంఘం, నంద్యాల విక్టోరియా రీడింగ్ రూంలో ఆదివారం సంఘీభావ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. కొమ్మా శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బొజ్జాదశరథరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జాదశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వెనుకబడిన రాయలసీమప్రాంతం రాష్ట్ర విభజన జరిగి 11సంవత్సరాల కాలంలో మరింత తీవ్ర వివక్షతకు గురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సీమలోని ప్రాజెక్టుల నిర్మాణం ప్రక్కన పెడితే నిర్మించిన ప్రాజెక్టులు ఒకటొకటి నిర్వీర్యం అవుతున్నా పాలకులు సంరక్షణపై దృష్టిపెట్టడం లేదని విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టు ఫంజ్‌పూల్ దెబ్బతిన్నా, అలగనూరు రిజర్వాయరు తెగిపోయినా, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా, గోరుకల్లు రిజర్వాయరు నేడో రేపో తెగే పరిస్థితులు ఉన్నా, తుంగభద్ర డ్యాం గేట్లకు భద్రత లేకున్నా, నిర్మాణంలో ఉన్న తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టులు ఇంకా 20ఏళ్లయిన వెలుగుచూడని పరిస్థితులు ఉన్నా పాలకులకు చీమకుట్టినట్లు లేదని తీవ్రంగా విమర్శించారు. కృష్ణాజలాల సద్వినియోగంపై కీలకమైన ఈ నిర్మాణాల వాస్తవపరిస్థితిని రాయలసీమ ప్రజాప్రతినిధులు కడపలో జరిగే మహానాడులో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ముందు ఉంచాలని బొజ్జా విజ్ఞప్తి చేశారు. అధినాయకులను ప్రసన్నం చేసుకునే భజన కొంత తగ్గించుకుని రాయలసీమ సమాజ హితం కోసం అస్తవ్యస్తంగా ఉన్న రాయలసీమ సాగునీటి రంగ పరిస్థితులు, రాయలసీమ నుంచి కార్యాలయాల తరలింపు నిలుపుదల కృష్ణానది యాజమాన్యబోర్డు కార్యాలయంలో కర్నూలులో ఏర్పాటు, నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి తక్షణమే తరలింపు, కడప ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల ప్యాకేజి, తదితర అంశాలను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని బొజ్జా హితవు పలికారు. రాయలసీమను మభ్యపరిచే గోదావరి భనకచర్ల అనుసంధానాన్ని వ్యతిరేకిస్తూ గోదావరి నీటిని సాగర్‌కు మళ్లించి శ్రీశైలం నీటిని పూర్తిగా రాయలసీమ వినియోగించుకునే విధానంపై రాయలసీమ ప్రజాప్రతినిధులు అధినాయకత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని బొజ్జా కోరారు. రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్యవైఖరిని సమాజం అర్థం చేసుకునే విధంగా ఇంటింటి ప్రచారం చేపట్టాలని నంద్యా రైతుసంఘం సభ్యులను బొజ్జాదశరథరామిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. మే31న సంగమేశ్వరం వద్ద నిర్వహించే ప్రజా బహిరంగసభలో పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని బొజ్జా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు యూనస్, కార్యదర్శి చింతపల్లినాగకుమార్, ఉపాధ్య క్షులు దండెసుధాకర్, మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ చిమ్మానాగన్న, కరీంబాష, జానుజాగో మహబుబ్‌బాష, బిసి.నాయకులు, జిల్లెల్లశ్రీరాములు, న్యాయవాది అసదుల్లా, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కమహానాడుకు సిద్ధమవుతున్న నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు

**ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న హాజరవుతున్న పార్టీ నేతలు**



**ఆత్మకూరు,మే25,ప్రభాతవార్త:**
విశ్వవిఖ్యాత నట సౌరభౌమ ఆంధ్రుల మహనటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఈనెల 27, 28, 29 తేదిలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో జరిగే మహానాడు సమావేశానికి శ్రీశైలం నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున్న హాజరవుతున్నట్లు సమాచారం. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు సిద్ధమైయ్యారు. ఈసారి జరగబోయో మహానాడు వేడుకులకు నియోజకవర్గ స్థాయిలో మహిళలకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. నియోజకవర్గంలో మిని మహానాడు కార్యక్రమంలో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమంతో పాటు పార్టీ నూతన కమిటిలు, యువతకు ఉత్సహం ఇచ్చే విదంగా అవకాశాలు కల్పించారు. నియోజకవర్గ స్థాయిలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు కార్యక్రమం తరలి వెళ్లేందుకు సిద్ధమవుత్నుట్లు సమాచారం. ముఖ్యంగా ఈ మహానాడులో ముఖ్య అతిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, అభిమానులతో పాటు నియోజకవర్గ ప్రజలు హాజరవుతున్నారు. మరోసారి రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ సీనినటుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకల సందర్భంగా ఈసారి రాయలసీమ ప్రాంతంలో మహానాడు వేడుకలను జరపడం విశేషం. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పార్టీ నేతలు, తెలుగు తమ్ముళ్లు, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపిలు పెద్దఎత్తున్న హాజరవున్నట్లు సమాచారం. శ్రీశైలం నియోజకవర్గం నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా అధిక సంఖ్యలో మహానాడుకు తరలి వెళ్లేందుకు తెలుగు తమ్ముళ్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# వికసించిన మే పుష్పం..!



**గోనెగండ్ల,మే,25,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన గోనెగండ్లలో మాజీ సర్పంచ్ రాఘవేంద్రనాయుడు ఇంట్లో మే నెల పుష్పం పూసింది. ప్రతి ఏడాది మే నెలలోనే పుష్పం పూస్తుందని ఆయన తెలిపారు.ఈ పుష్పం చూడడానికి అందగా ఉ ండటంతో కాలనీ వాసులు పుష ్పంను చూసేందుకు వస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది మే 25న వికసించిదని తెలిపారు.ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ పుష్పం పూస్తుందని అన్నారు.

# ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి

**: తమ తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు**
**: కోరిన వారందరి ప్రార్థనా మందిరాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తా : బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లె రూరల్ మే 25 ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని దొరకోట మజీదు, బీసీ కాలని సమీపంలో మాసుమ్ భాషా ఖాద్రీ మజీదులలో తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ను అరుణ భారతి సాహితి సాంస్క ృతిక సంస్థ అధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికం అడ్వైజరీ మెంబర్, బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముందుగా ఆయా మజీదుల వద్దకు చేరుకున్న బీసీ రాజారెడ్డికి స్థానికులు గజమాలలతో, పూల వర్షం కురిపిస్తూ,ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి తన సొంత నిధులతో మజీదుల్లో ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించి మజీదులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ, బనగానపల్లె పట్టణంలోని ఆయా ప్రార్థనా మందిరాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడం కోసం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు ఏప్రిల్ 2వతేది నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలో 48 పెద్ద, మధ్య , చిన్న ప్రార్థన మందిరాలు ఉన్నాయని ఆయా ప్రార్థన మందిరాలకు సంబంధించి కొంతమంది పెద్దలు తనను సంప్రదించి తాగునీటికి ఇబ్బంది ఉందని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చెప్పిన మాట మేరకు రెండు నెలలు పూర్తికాకముందే బనగానపల్లె పట్టణంలోని రెండు మజీదుల్లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయా ప్రార్థన మందిరాల్లో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని తనను సంప్రదించిన వారికి వరుస క్రమంలో త్వరలోనే అన్నిచోట్ల ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. బనగానపల్లె పట్టణంలోని అన్ని ప్రధాన మజీదులు, దేవాలయాలకు, చర్చిలకు మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రార్థన మందిరాల వారి కోరిక మేరకు 100 నుంచి 1500 లీటర్ల కెపాసిటీ గల ప్రీమియం క్వాలిటీ వాటర్ ప్లాంట్ తో పాటు 80 లీటర్ల కెపాసిటీ గల బ్లూ స్టార్ కంపెనీకి చెందిన కూలింగ్ వాటర్ మిషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ప్రారంభించి వాటిని ఆయా ప్రార్థన మందిరాలకే అంకితం చేస్తామన్నారు. ప్లాంట్ పై పూర్తి సర్వహక్కులు ప్రార్థన మందిరాల వారికే కలిగి ఉంటాయన్నారు. ప్లాంట్ నిర్వహణ ఇతరత్రా బాధ్యతలు వారే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆయా ప్రార్థన మందిరాల్లో తాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీసీ రాజారెడ్డి సూచించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేస్తున్న వాహనాల పట్టివేత



**ప్యాపిలి మే 25ప్రభాతవార్త:** మండలంలోని బావిపల్లి నుండి అనుమతులు లేకుండ బలపం రాయిని తరలిస్తున్న టిప్పర్లను గనులశాఖ అధికారులు పట్టుకొని జలదుర్గం పోలీసు స్టేషన్ లో ఉంచారు. బావిపల్లి గనుల్లోని అనుమతులు లేకుండ బలపంను అక్రమంగా తరలిస్తున్నారని వచ్చిన పిర్యాదుల మేరకు సంబంధిత అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. రాత్రి వేళల్లో అక్రమ రవాణాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు చెపుతున్నారు...

# సంగమేశ్వరంలో పెరుగుతున్న భక్తుల రద్దీ



**కొత్తపల్లె, మే 25, ప్రభాతవార్తః** మండలంలోని సంగమేశ్వరంలో కృష్ణాజలాలు పెరుగుతుండడంతో గర్భాలయాన్ని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతుంది. ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వేపదారు శివలింగాన్ని దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మరి కొన్నిరోజుల్లో గర్భాలయ దర్శనభాగ్యం ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# బీసీల కోసమే తెలుగుదేశం పార్టీ అవిర్భవించింది



**కర్నూలు హస్పిటల్, మే 25, ప్రభాతవార్తః**
బీసీల కోసమే తెలుగుదేశం పార్టీ అవిర్భవించిందని శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్ తెలిపారు. మహానాడు కార్యక్రమానికి సంబంధించి జనసమీకరణ కోసం కర్నూలు జిల్లా ఇంచార్జీగా అదిష్టానం నియమించిందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కర్నూలు నగరంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన కలిశారు. పెద్ద ఎత్తున మహానాడుకు తరలివచ్చేందుకు తెలుగుదేశం పార్టీ నేతలు, అభిమానులు సిద్దంగా ఉన్నారన్నారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిపై పోరాటం చేసినట్లు గత పాలనను అంతం చేయడానికి ప్రతిఒక్కరు పోరాటం చేశారని ఈశ్వర్ తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు నాగేశ్వర్‌రావు యాదవ్ మాట్లాడుతూ బీసీలకు బడ్జెట్‌లో 47 వేల కోట్ల రూపాయలు పెట్టడం సంతోషంగా ఉందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి





**నంద్యాల, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి**
కర్నూలు-కడప జాతీయరహదారిపై చాగలమర్రి సమీపంలో ఉన్న టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐతో పాటు రాత్రి డ్యూటిలో ఉన్న కోవెలకుంట్ల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ క్యూఆర్ టీంలో ఉన్న సాత్రిశేఖర్ ఆదివారం ఉదయం విధులు ముగించుకుని హైవే వెహికల్‌లో ఆళ్లగడ్డకు వస్తూ హైవే దాబా వద్ద ఆగి టీ తాగారు. తనకు పని ఉందని హైవే వెహికల్‌ను వెళ్లమని చెప్పి అటుగా వెళ్తున్న బైక్‌ను ఆపి ఆళ్లగడ్డ వైపు వస్తుండగా పాలవాహనం బైకును తగలడంతో శేఖర్ తలకు బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం నంద్యాల హృదయానంద ఆసుపత్రికి తరలించారు. అయితే కానిస్టేబుల్ కోలుకోలేక మృతిచెందారు. చాగలమర్రి మండలంలోని మద్దూరు మృతుడి స్వగ్రామం. బైక్ నడుపుతున్న అరవింద్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. పాలవాహనం డ్రైవర్‌ను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. కానిస్టేబుల్ మృతి పట్ల పోలీసు అధికారులు, పోలీసులు విచారం వ్యక్తం చేస్తూ కుటుంబీకులను తమ ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

# ఘనంగా దొర్వ్రిలక్ష్మీనరసింహస్వామి 41వ రోజు వేడుకలు



**రుద్రవరం, మే 25, ప్రభాతవార్త**
రుద్రవరం సమీపంలో వెలసిన దొర్వ్రిచెంచులక్ష్మీనరసింహస్వామి ధ్వజప్రతిష్ఠ నిర్వహించి 41రోజులు గడిచిన సందర్భంగా ఆదివారం 41వరోజు పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ, హోమాలు, మంగళహారతీ, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలను రాచమడుగు కౌశివిశ్వనాథశర్మ, శేషఫణిశర్మ, ఆలయపూజారి నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే భక్తులకోసం ఆలయకమిటీ వారిచే అనప్రసాదవితరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలతో ఏర్పాటుచేసిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, మండలకేంద్రమైన రుద్రవరంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు ఈ వేడుకలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అర్చకులు, నిర్వాహకులు, ఆలయకమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అశోక్‌వర్మ మృతి పార్టీకి తీరనిలోటు

**- వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి**



**మంత్రాలయం,మే 25,ప్రభాతవార్త:**
మంత్రాలయం పట్టణానికి చెందిన వైసిపి నాయకులు అశోక్‌వర్మ మృతి వైసిపి పార్టీకి తీరనిలోటని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.ఆదివారం అశోక్‌వర్మ అనారోగ్యంతో మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న ఆయన ఎంఎల్ఏ వై.బాల నాగిరెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అశోక్‌వర్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.అశోక్‌వర్మ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని భారోసా ఇచ్చారు.వీరివెంట సర్పంచ్ భీమయ్య నాయకులు మల్లికార్జున,రామాంజినేయులు తదితరులు ఉన్నారు.

# నేటి పోలీసు ప్రజాసమస్యల పరిష్కారవేదిక

**తాతా ్కలిక రద్దు: జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా**
**నంద్యాల, మే 25. ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరుగవలసిన ప్రజాసమస్యల పరిష్కారవేదిక(పిజిఆర్ఎస్)ను కొన్ని అనివార్య కారణాల వల్ల తాత్కాలికముగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్‌పి అధిరాజ్‌రాణాసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని పిజిఆర్ఎస్‌కు రావొద్దని సూచించారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు ఈ అంశాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చేసోమవారం జూన్2న జిల్లాపోలీసు కార్యాలయంలో పోలీసు పిజిఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని జిల్లా ఎస్‌పి తెలిపారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజాపిర్యాదులు స్వీకరణ

**నంద్యాల, మే 25,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పిర్యాదులు స్వీకరించడము జరుగుతుందని కలెక్టరు జి.రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారము ఉదయం 9.30నిమిషాలకు కలెక్టరు కార్యాలయం నందుజిల్లా నలుమూలనుండి వచ్చే అర్జిలను స్వీకరించడము జరుగుతుందని చెప్పారు. కావున జిల్లాస్థాయి అధికారులు తమ 9.30నిమిషాలకు హాజరు కావాలని అమె కోరారు.

# మృతిచెందిన కానిస్టేబుల్‌శేఖర్‌కు పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

**- అ శ్రునయనాలతో కానిస్టేబుల్‌కు అంతిమవీడ్కోలు**



**చాగలమర్రి మే 25, ప్రభాతవార్త**
నంద్యాల జిల్లా కోవెలకుంట్ల పోలీస్‌స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సాత్రిశేఖర్ విధులు ముగించుకుని ఆళ్లగడ్డ పట్టణానికి తిరిగి వస్తూ ఆదివారం తెల్లవారుఝామున ఆగిఉన్న మోటారు సైకిలును పాలవాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం నంద్యాల హృదాయనంద ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా శేఖర్ కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. అనంతరం సంబంధిత అధికారులు పోలీస్‌శాఖ తరపున ఆర్థికసాయం అందించడంతో పాటు పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించడంతో ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్ ఆధ్వర్యంలో శేఖర్ మృతదేహానికి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబానికి పోలీసుశాఖ తరపున రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆదివారం విధినిర్వహణలో భాగంగా రోడు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ శేఖర్‌కు పోలీసులాంఛనలతో స్వగ్రామమైన చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్, ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డిలు కానిస్టేబుల్ మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం గాలిలోకి తుపాకులు పేల్చి కన్నీటి వీడో ్కలు పలికారు. మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాన్ని అన్నివిధాలా అండగా ఉంటామని డిఎస్‌పి ప్రమోద్ తెలిపారు.



# వైన్ షాపులో రూ.3.99 లక్షలు ఛోరీ

**- కేసునమోదు**






**బేతంచెర్ల, మే 25, ప్రభాతవార్తః**
పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలో ఉన్న రమ్య వైన్స్‌లో గర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి ఛోరీకి పాల్పడి రూ.3.99 లక్షల నగదు ఎత్తికెళ్లినట్లు సిఐ వెంకటేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు. మద్యం నిర్వాహకులు కెపి భూపాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. వివరాల మేరకు మద్యం అమ్మిన మొత్తాన్ని క్యాష్ కౌంటర్‌లో ఉంచి ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు వైన్‌షాపు రేకును తొలగించి కౌంటర్ బీగాలను పగలగొట్టి నగదును తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సిఐ తెలిపారు.

# గోనెగండ్లలో మోస్తారు వర్షం



**గోనెగండ్ల,మే,25,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన గోనెగండ్లలతో పాటు గాజులదిన్నె,హెచ్ కైరవాడి,అలువాల,కులుమాల,గ్రామాలలో ఆదివారం సాయంత్రం ఉరుములు,మెరుపుతో కూడిన వర్షం కురిసింది.దీంతో వీదులు జలమయం అయ్యాయి.గోనెగండ్ల పలు వీదులలో వర్షం నీరు పారడంతో జన ంకు ఎండ వేడిమి నుంచి కొంత ఉపశమనం కలిగింది. మండు వేసవిలో ఆదివారం మధ్యహ్నం కురిసిన వర్ ్షం జనంకు కొంత ఊరటనిచ్చింది.కొంత మేర భూమి చల్లబడిందని ప్రజలు తెలుపుతున్నారు.రెండు మూడు రోజుల వాతావరణం చల్లగా ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు.దిగువ ప్రాంతంలోని ఇండ్లలోకి వర్షంపునీరు వచ్చి చేరింది.

# చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి రూ.25 వేలు విరాళం

**బనగానపల్లె, మే 25, ప్రభాతవార్తః** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి నందవరం గ్రామవాస్తవ్యులు తూర్పునాటి ఆశోక్, తుర్పునాటి అంకాలు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25 వేలు విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులు వేదపండితులకు అందజేశారు. దాతలచే ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

